RNI: APTEL/2010/36742



# న్యూస్ వార్
## వార్తా పత్రిక

నల్లగొండ | epaper.news war.com | శుక్రవారం 17, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :27 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00



## అమెరికా సైనికులను బందీలుగా పట్టుకుంటాం: ఇరాన్ హెచ్చరిక

అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రరూపం దాల్చుతున్నాయి. హోర్ముజ్ జలసంధి వద్ద కొనసాగుతున్న నిర్బంధంపై ఇరాన్ తాజాగా తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఈ నిర్బంధం ఇలాగే కొనసాగితే వేలాది మంది అమెరికా సైనికులను బందీలుగా తీసుకునే అవకాశం ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఇరాన్‌పై అమెరికా నౌకాదళ ఆంక్షలు అమలు చేస్తోంది. ఇరాన్ పోర్ట్‌లను దిగ్బంధనం చేస్తోంది. ఇరాన్ పోర్టుల నుంచి బయటకు వచ్చే, లోపలకి వెళ్లే నౌకలను అమెరికా సైన్యం అడ్డుకుంటోంది. దీని వల్ల ఇరాన్ సముద్ర వాణిజ్యానికి తీవ్రం ఆటంకం కలుగుతోంది. హోర్ముజ్ జలసంధిలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

2

## ఈ రాజ్యాంగ సవరణ
# బిల్లు దేశ చరిత్రలోనే గొప్పది






2 లో..

- దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టం
- ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు
- 'దేశానికి సరికొత్త దిశ ను సూచించే ప్రయత్నం
- మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం
- ప్రధాని నరేంద్ర మోదీ

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించా ల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావ కాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశ ను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు.




## అమెరికా-ఇరాన్ మధ్య రెండో దఫా చర్చలు..
### సమాచారం లేదంటున్న పాకిస్థాన్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు చెక్ పెట్టేందుకు అమెరికా-ఇరాన్ రెండో సారి శాంతి చర్చలకు సిద్ధమవుతున్నాయి. మొదటి విడత చర్చలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగాయి. ఆ చర్చలు స్పష్టమైన ఒప్పందం లేకుండానే ముగిశాయి.

2

### రేవంత్ ట్రాప్‌లో సౌత్
## ప్రజలు పడరు: రాంచందర్ రావు

హైదరాబాద్,

కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు ఆరోపించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకి స్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు.రేవంత్ రెడ్డి నార్త్ సౌత్



డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు.

### తాజ్‌మహల్ తరహాలో
# చార్మినార్ అభివృద్ధి

ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను చూసేందుకు సందర్శకులు ఎలా తరలివస్తారో, అలా చార్మినార్‌కు కూడా వచ్చేలా అభివృద్ధి చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. టూరిజం ఎండీ గౌతమి, పురావస్తు, కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీతో కలిసి చార్మినార్, సర్దార్ మహల్, చౌమహల్లా ప్యాలెస్, గుల్జర్ హౌస్, పత్తర్‌ఘట్టి, లాడ్ బజార్ తదితర ప్రాంతాలను పరిశీలించారు, టూరిజం ప్రమోషన్‌లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక కట్టడాల అభివృద్ధికి కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

2





2

## పెట్టుబడులు పెట్టండి.. అమెరికా పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

## డీలిమిటేషన్‌తో తెలంగాణకు అన్యాయం చేస్తే మరో ఉద్యమం తప్పదు:
### కల్వకుంట్ల కవిత





2

## ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి: నిరంజన్ రెడ్డి

### డీలిమిటేషన్ బిల్లుపై 2
# ప్రతిష్ఠంభన..

**ఎంపీలంతా హాజరుకావాలని కాంగ్రెస్ విజ్ఞప్తి**





2

## జనగణన ప్రక్రియ చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది: అమిత్ షా

# అమెరికా సైనికులను బందీలుగా పట్టుకుంటాం: ఇరాన్ హెచ్చరిక

హైద్రాబాద్ న్యూస్‌వార్ ప్రతినిధి

అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రరూపం దాల్చుతున్నాయి. హోర్ముజ్ జలసంధి వద్ద కొనసాగుతున్న నిర్బంధంపై ఇరాన్ తాజాగా తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఈ నిర్బంధం ఇలాగే కొనసాగితే వేలాది మంది అమెరికా సైనికులను బందీలుగా తీసుకునే అవకాశం ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఇరాన్‌పై అమెరికా నౌకాదళ ఆంక్షలు అమలు చేస్తోంది. ఇరాన్ పోర్ట్‌లను దిగ్బంధనం చేస్తోంది. ఇరాన్ పోర్టుల నుంచి బయటకు వచ్చే, లోపలకి వెళ్లే నౌకలను అమెరికా సైన్యం అడ్డుకుంటోంది. దీని వల్ల ఇరాన్ సముద్ర వాణిజ్యానికి తీవ్రం ఆటంకం కలుగుతోంది. హోర్ముజ్ జలసంధిలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. నిర్బంధం కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. హోర్ముజ్ జలసంధిపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నిస్తే తాము ప్రయోగించే తొలి క్షిపణి దాడికే అమెరికా నౌకలు మునిగిపోతాయని వార్నింగ్ ఇచ్చింది. 'హోర్ముజ్‌కు రక్షక భుటుడిగా మారాలని ట్రంప్ అనుకుంటున్నారు. అమెరికా వంటి శక్తివంతమైన సైన్యం చేయాల్సిన పనేనా ఇది హోర్ముజ్‌పై ఆధిపత్యం చూపాలని చూస్తే.. మా తొలి క్షిపణి దాడికే మీ నౌకలు మునిగిపోతాయి. అక్కడ ఉన్న అమెరికా సైనికుల ప్రాణాలు కూడా పోతాయి. ఇరాన్‌లో భూతల దాడుల కోసం వచ్చిన అమెరికా సైనికులను బందీలుగా పట్టుకుంటాం' అని ఇరాన్ సుప్రీం లీడర్ సైనిక సలహాదారుడు మోహ్‌సేన్ రెజాయి హెచ్చరించారు.

# అమెరికా-ఇరాన్ మధ్య రెండో దఫా చర్చలు..

## సమాచారం లేదంటున్న పాకిస్థాన్

హైద్రాబాద్ న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు చెక్ పెట్టేందుకు అమెరికా-ఇరాన్ రెండో సారి శాంతి చర్చలకు సిద్ధమవుతున్నాయి. మొదటి విడత చర్చలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగాయి. ఆ చర్చలు స్పష్టమైన ఒప్పందం లేకుండానే ముగిశాయి. అయినప్పటికీ, రెండు దేశాలు మళ్లీ చర్చలు కొనసాగించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ వారం రోజుల్లోనే ఆ చర్చలు జరగొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.రెండో దఫా శాంతి చర్చలు ఎక్కడ నిర్వహిస్తారన్న విషయంపై తమకు ఎలాంటి సమాచారమూ లేదని పాకిస్థాన్ వెల్లడించింది. రెండో విడత చర్చలు జరగనున్నాయి కానీ, వాటి తేదీ, వేదిక ఇంకా ఖరారు కాలేదని పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల ప్రక్రియలో మొదటి నుంచి పాకిస్థాన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఇరు పక్షాల మధ్య సమాచార వారధిలా పని చేస్తోంది. అందువల్లే తొలి విడత చర్చలు పాకిస్థాన్‌లో జరిగాయి. రెండో విడత చర్చలు కూడా త్వరలోనే జరగబోతున్నాయి. అయితే ఇంకా తేదీ, వేదిక ఖరారు కాలేదు ( కాగా, ఈ చర్చలు ముందుకు సాగడంలో కొన్ని కీలక అవరోధాలు కనబడుతున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇరు దేశాల మధ్య నెలకొన్న విభేదాలు, హోర్ముజ్‌ను పూర్తిగా తెరవడం, ఆర్థిక ఆంక్షలు ఎత్తివేయడం మొదలైన అంశాల గురించి చర్చలకు ముందే క్లారిటీ రావాల్సి ఉంది.

# పెట్టుబడులు పెట్టండి.. అమెరికా పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో మంత్రి శ్రీధర్ బాబ ఈరోజు (గురువారం) సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ , సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. ద్వారా 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు.ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం.

# ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి: నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి( తీవ్రంగా ఖండించారు. తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్-భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు. భారత రాజ్యాంగానికి లోబడి, పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటం ఫలితంగా తెలంగాణ సాక్షాత్కరించిందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. మిడిమిడి జ్ఞానం, అవగాహన లోపంతో బీజేపీ ఎంపీలు తెలంగాణ ఏర్పాటు మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు.. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ విభజన విషయంలో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, బీజేపీ పార్టీ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఈ రాజ్యాంగ సవరణ బిల్లు దేశ చరిత్రలోనే గొప్పది

## దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టం

## ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు

## 'దేశానికి సరికొత్త దిశ ను సూచించే ప్రయత్నం

## మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం

## ప్రధాని నరేంద్ర మోదీ

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించా ల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశ ను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు.



'పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు.

### అన్ని పార్టీలు మద్దతివ్వండి..

ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయనివ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్ల మెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే. వారు తమ హక్కుల కోసం 30 ఏళ్లుగా పోరాడుతు న్నారు. తమ శక్తి నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ బిల్లు వెనుక ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఈ విషయంలో రాజకీయం చేయొద్దు. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.

### తప్పుడు ప్రచారం వద్దు..

'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ రేపు(శుక్రవారం) ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు.

# తాజ్‌మహల్ తరహాలో చార్మినార్ అభివృద్ధి

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను చూసేందుకు సందర్శకులు ఎలా తరలివస్తారో, అలా చార్మినార్‌కు కూడా వచ్చేలా అభివృద్ధి చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. టూరిజం ఎండీ గౌతమి, పురావస్తు, కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీతో కలిసి చార్మినార్, సర్దార్ మహల్, చౌమహల్లా ప్యాలెస్, గుల్జర్ హౌస్, పత్తర్‌ఘట్టి, లాడ్ బజార్ తదితర ప్రాంతాలను పరిశీలించారు, టూరిజం ప్రమోషన్‌లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక కట్టడాల అభివృద్ధికి కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.కుతుబ్ షాహీ టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్‌వే నిర్మాణ ప్రతిపాదనలపై పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరా తీశారు. టూంబ్స్‌లోని ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్‌లో జరుగుతున్న పనులను కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహియుద్దీన్‌తో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం రోప్ వే పనుల గురించి చర్చించారు. గోల్కొండ కోట సమీపంలోని బస్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం కటోరా హౌస్, ఖజానా బిల్డింగ్ మ్యూజియంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో టీజీడీసీ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జునరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్‌తో తెలంగాణకు అన్యాయం చేస్తే మరో ఉద్యమం తప్పదు: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్ద కుట్ర అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి, డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందని ఆమె విమర్శించారు.డీలిమిటేషన్ బిల్లుపై ఢిల్లీ వేదికగా కవిత మాట్లాడుతూ.. 'మహిళ బిల్లుకు డీలిమిటేషన్ బిల్లును లింక్ చేయటం పెద్ద కుట్ర. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణకు రాజకీయ ప్రాధాన్యం తగ్గిస్తే ఊరుకునేది లేదు. ఒకవేళ డీలిమిటేషన్ పేరుతో తెలంగాణ సీట్ల సంఖ్యను తగ్గిస్తే, రాష్ట్ర ప్రయోజనాల కోసం మరో ఉద్యమం తప్పదు. మహిళా రిజర్వేషన్లలో కచ్చితంగా బీసీ సబ్ కోటా ఉండాలి. అప్పుడే వెనుకబడిన వర్గాల మహిళలకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం దక్కుతుంది' అని అన్నారు.

# మా అభిప్రాయాన్ని ముందే చెప్పాం.. రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై సోనియా గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:

మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన బిల్లులను నేడు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు. 131వ రాజ్యాంగసవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను మంత్రి మేఘ్‌వాల్ ప్రవేశపెట్టగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాలకు సంబంధించిన బిల్లును అమిత్ షా సభ ముందు పెట్టారు. బిల్లులను అనుమతించాలా? వద్దా? అన్న అంశంపై ఓటింగ్ జరగ్గా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు. ఈ బిల్లులపై 12 గంటల పాటు చర్చ జరగనుంది. అవసరమైతే సమయాన్ని స్పీకర్ పొడిగిస్తారని కేంద్రం పేర్కొంది. రేపు సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరిగే అవకాశం ఉంది.

# డీలిమిటేషన్ బిల్లుపై ప్రతిష్ఠంభన..

## ఎంపీలంతా హాజరుకావాలని కాంగ్రెస్ విజ్ఞప్తి

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ ప్రక్రియను డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ తెలిపారు. అయితే.. టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరించినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకించాలని ఆయన కోరారు.ఇదిలా ఉండగా.. తమిళనాడులోనూ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీస్తుండగా.. విపక్ష ఐక్యతకు ఇది పరీక్ష కాలంగా మారింది.

# జనగణన ప్రక్రియ చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది: అమిత్ షా

న్యూఢిల్లీ :

ప్రజల్లో ఆందోళన కలిగించేలా విపక్షాల వ్యాఖ్యలున్నాయని హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టకుండా ఎలా చర్చ చేపడతారని, బిల్లు ప్రవేశపెట్టకుండానే ఎలా ప్రశ్నిస్తారని ప్రశ్నించారు. లోక్ సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా ఆమోదం తెలిపారు. సందర్భంగా చర్చ ప్రారంభించిన అమిత్ షా మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల అమలుకు ఈ రెండు బిల్లులు కీలకమని, రాజ్యాంగ సవరణతో పాటు మరో 2 బిల్లులు ప్రవేశ పెడుతున్నామని తెలియజేశారు. బిల్లు సభలో ప్రవేశ పెట్టిన తర్వాత సభ్యులు అభిప్రాయాలు చెప్పవచ్చునని సూచించారు. జనగణన ఎందుకు చేపట్టలేదని సమాజ్‌వాదీ పార్టీ జాతీయ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు అఖిలేష్ యాదవ్ ప్రశ్నిస్తున్నారని అన్నారు. జనగణన ప్రక్రియ చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించిందని, జనగణన ప్రక్రియ ఇప్పటికే మొదలైందని గుర్తించాలని సూచించారు. ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతోందని..ఇళ్లకు ఎలాంటి జాతి ఉండదని, వ్యక్తుల జనగణన జరిగిన సమయంలో జాతి ప్రస్తావన ఉంటుందని, మహిళా రిజర్వేషన్ల కోసం రెండు రాజ్యాంగ సవరణలు తప్పనిసరి అని అమిత్ షా పేర్కొన్నారు.




న్యూస్ వార్
వార్తా పత్రిక

**సంపాదకీయం...**

# ‘జలసంధి’ ముట్టడి- శాంతికి గండి

**ఇరాన్ అమెరికా చర్చలు విఫలం కావడంతో అనిశ్చితి మేఘాలు దట్టంగా కమ్ముకుంటున్నాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మ్మజ్ జలసంధిని బంధించకుండా అలాగే అణునిల్వలు, అణ్వాయుధ తయారీ వంటి అంతర్జాతీయ సమస్యలను ఈ ఒప్పందంలో ఇమడ్చకుండా మిగతా అంశాలపై చర్చలు సాగితేనే చిక్కులు వీడతాయన్న అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది. 197679 మధ్యకాలంలో అమెరికా మద్దతుతో షా పాలన బలంగా ఉన్నట్టు కనిపించినా, ప్రజల్లోని అసంతృప్తి 1979 లో అమెరికా మద్దతు గల ప్రభుత్వాన్ని పడగొట్టి ఇస్లామిక్ విప్లవానికి దారితీసింది. అప్పటినుంచి ఇరాన్‌కు అమెరికాకు మధ్య సన్నిహిత సంబంధాలు కానీ, చర్చలు కానీ జరగలేదు. మళ్లీ ఇప్పుడు ఈ రెండు దేశాల మధ్య చర్చలు ప్రారంభం కావడం చారిత్రాత్మకమైన సంఘటన. మొదటిసారి ఈ రెండు దేశాల ముఖాముఖి ప్రత్యక్ష చర్చలు బెడిసికొట్టడం దుష్పరిణామానికి సంకేతమే. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ అణ్వస్త్ర తయారీతోసహా అమెరికా షరతులేవీ ఇరాన్ ఒప్పుకోవడం లేదనీ విలేకరులకు వెల్లడించారు. ఒక్క సమావేశం తోనే ఒప్పందం ఎలా కుదురుతుందని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ విస్మయం ప్రకటిస్తోంది. అమెరికావి సాధ్యం కాని గొంతెమ్మ కోరికలని ఇరాన్ ప్రభుత్వ వార్తాపత్రిక వ్యాఖ్యానించింది.**

ఇరుదేశాలు యుద్ధ విరమణకు తాత్కాలికంగా నిర్ణయించడంతో కొన్నిరోజుల పాటు ఆర్థిక మార్కెట్లు పుంజుకోవడం కనిపించింది. ఇప్పుడు మళ్లీ అకస్మాత్తుగా పరిస్థితి సంక్షోభంలోకి జారుకునే ప్రమాదం ఏర్పడింది. హర్మ్మజ్ జలసంధిని ముట్టడించడం, నౌకారవాణాను అడ్డుకోవడం ప్రధాన సంక్షోభం అయినప్పటికీ దాన్ని నివారించకుండా కొనసాగితే ఇది ఎప్పుడు పరిష్కారమవుతుందో ఏ దేశం చెప్పలేకపోతోంది. అయితే ఇటు ఇరాన్, అటు అమెరికా ఈ రెండూ చర్చలు ముగిసిపోలేదన్న సంకేతాలు అందించడం ఆశలు చిగురిస్తున్నాయి. ఒప్పందం కుదర్చడంలో వాన్స్ వైఫల్యం చర్చలు ముగిసిపోయినట్టు కాదని ఇరాన్ అభిప్రాయపడుతోంది. రెండు దేశాల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ చర్చలు కొనసాగుతాయని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ తన ఎక్స్ ఖాతా ద్వారా తెలియజేసింది. అయితే మళ్లీ చర్చలు ఎప్పుడు ప్రారంభమవుతాయో స్పష్టం చేయలేదు. రెండు దేశాలు చర్చలు సాగించడం తప్పనిసరి. అణుసంబంధిత అంశాలు క్లిష్టంగా ఉంటాయి కాబట్టి వాటిని ఇతర అంశాల నుండి వేరు చేసి సుదీర్ఘకాలం నిరంతర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న అభిప్రాయం వినబడుతోంది. అలాగే లెబనాన్‌పై బాంబు దాడులు కొనసాగించకుండా ఇజ్రాయెల్‌ను అమెరికా కట్టడిచేయడం తక్షణ అవసరం. బాంబు దాడులవల్ల హెజ్బొల్లా వర్గాలతో సంబంధం లేని అమాయక ప్రజలు వేలాదిమంది ప్రాణాలు కోల్పోతున్నారు. హర్మ్మాజ్ జలసంధిని తన అధీనంలో బంధించకుండా, అలాగే రవాణా నౌకలపై టోల్ రుసుం విధించకుండా స్వేచ్ఛగా రవాణా జరిగేలా ఇరాన్ చొరవ చూపవలసిన అవసరం ఉంది. జలసంధి ద్వారా సురక్షిత ప్రయాణంకోసం కొన్ని నౌకలు ఇరాన్ అధికారులకు దాదాపు 2 మిలియన్ డాలర్లు (దాదాపు 16 నుంచి 17 కోట్ల రూపాయలు) చెల్లించినట్టు సమాచారం. ఇదే విధంగా ఇజ్రాయెల్ లేదా వారి మిత్రదేశాలతో సంబంధం లేని నౌకల రవాణాకు భద్రత కల్పించడానికి నెలవారీ 180 మిలియన్ డాలర్లు చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు వెల్లడించాయి. 1982 లో ఐక్యరాజ్యసమితి సముద్ర చట్టం ఒప్పందాన్ని రూపొందించగా, ఇరాన్‌తో సహా 168 దేశాలు ఆమోదించాయి. అయితే ఇరాన్ ఆమోదించినప్పటికీ చట్టబద్ధంగా అమలులోకి తీసుకు రాలేదు. ఈ ఒప్పందం ప్రకారం ప్రపంచ మహా సముద్రాలు, వాటి వనరులపై ఆయా దేశాల హక్కులు, బాధ్యతలు నిర్ణయించబడ్డాయి. ఇప్పుడు హర్మ్మాజ్ జలసంధిని ఇరాన్ కానీ, అమెరికా కానీ ముట్టడిస్తే ఐక్యరాజ్యసమితి ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టే అవుతుంది. ఈ జలసంధిని మూసేయడం వల్ల అమెరికాకు ఎలాంటి నష్టం ఉండదని, ఈ జలసంధి ద్వారా అమెరికా సముద్ర వాణిజ్యం చాలా స్వల్పమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అమెరికా-ఇరాన్ చర్చలు విఫలం నెతన్యాహుయే కారణం? కానీ జలసంధి ముట్టడి వల్ల చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియా దేశాలే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది. ఎందుకంటే ఈ దేశాలన్నీ 50% కన్నా ఎక్కువ శాతం ఇంధనాన్ని ఈ జలసంధిద్వారా దిగుమతి చేసుకుంటున్నాయి. అంతేకాదు అమెరికా మిత్రదేశాలు సౌదీఅరేబియా, కువాయిట్, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల నుంచి కూడా చమురు ఎగుమతులకు ఆటంకం ఏర్పడుతుంది. ఇంతటి సంక్షోభాన్ని కూడా తమ దేశానికి లాభం తెచ్చే అవకాశంగా ట్రంప్ వినియోగించుకోవడం విచిత్రం. మా వద్ద చమురు నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, మా దేశానికి వచ్చి చమురును కొనుక్కుని వెళ్లండని ట్రంప్ పిలుపునిస్తున్నారు. సముద్రంలో మందుపాతరలు అమర్చి అంతర్జాతీయ వాణిజ్యానికి



దారిఇవ్వకుండా ప్రపంచ దేశాలను ఇరాన్ దోపిడీ చేస్తోందని ట్రంప్ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. ఈ బెదిరింపులకు అమెరికా లొంగిపోదని హెచ్చరిస్తున్నారు. ఇరాన్‌కు అనవసరంగా, అక్రమంగా టోల్ చెల్లించే ప్రతినౌకను క్షుణ్ణంగా తనిఖీ చేసి అడ్డగించాలని తన నావికా దళాన్ని ఆదేశించానని, అలా టోల్ చెల్లించే నౌకలకు దేనికీ నడిసముద్రంలో సురక్షితంగా ప్రయాణించే అవకాశం ఉండదని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాలు అంతర్జాతీయ రాజకీయాల్లో అమెరికా తన ఆధిపత్యాన్ని ఏ విధంగా ప్రదర్శిస్తోందో, ఇతర దేశాలతో దాని సంబంధాలు ఎలా మారుతున్నాయో సూచిస్తున్నాయి.

# వడగాలులు, ఎండలతో జాగ్రత్త

**పిడుగులతో కూడిన వర్షాల సమయంలో ఇంటివద్దనే ఉండాలి..**

**తుఫాన్లు వరదల సమయంలో అంటువ్యాదులతో జాగ్రత్త**


**ఇంటి పరిసరాలు అనేవి ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి..**


**ప్రకృతి విపత్తుల నుండి కాపాడుకోవడానికి సూచనలు తప్పక పాటించాలి..**

**- రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్**

**విజయవాడ,**

ఎండ తీవ్రతకు, వడగాల్పులకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణహాని నుండి కాపాడుకోవచ్చునని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలియజేసారు. తలనొప్పి, తలతిరగడం, తీవ్రమైన జ్వరం కలిగి ఉండడం, మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్ వంటివి వడదెబ్బ లక్షణాలుగా గుర్తించాలని ఆయన చెప్పారు. వడగాల్పుల నుండి రక్షణ కొరకు టోపీ, రుమాలు, తెలుపు రంగు కాటన్ వస్త్రాలను వినియోగించాలన్నారు. కళ్ల రక్షణ నిమిత్తం నాణ్యమైన సన్ గ్లాసెస్ వినియోగించాలన్నారు.





ఇంటివాతావరణం చల్లదనం కోసం ఇంటి పై కప్పులపై వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్, థర్మోకోల్ ఇన్సులేషన్ వంటి అంశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మేడపై మొక్కలు, ఇండోర్ ప్లాంట్స్ భవనాలను చల్లగా ఉంచుతాయని చెప్పారు. మొక్కలు ఉష్ణ తాపాన్ని తగ్గిస్తాయని సూచించారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచడం ద్వారా వేడి గాలుల నుండి ఉపశమనం లభించి చల్లని వాతావరణం అలముకుంటుందని చెప్పారు. వర్షం పడిన సమయంలో పిడుగుపాటుకు గురి కాకుండా తక్షణం జాగ్రత్తలు తీసుకోవాలని అయన సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడే సమయంలో ఇంటిలోనే ఉండాలని ఆయన సూచించారు. ఉరుముల సమయంలో సముద్రము, కొలనులు, చెరువుల దగ్గర ఉంటే వెంటనే దూరంగా వెళ్లాలన్నారు. రేకు లోహము కలిగిన నిర్మాణాలకు దూరంగా ఉండాలన్నారు. ఉరుముల శబ్దం వినగానే పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పశువుల కాపరులు, గొర్రెల కాపరులు వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలన్నారు. కారు, బస్సు లోపల ఉన్నవారు వెంటనే అన్ని డోర్స్ మూసివేయాలి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ఉన్నప్పుడు మెడవెనుక జుట్టు నిక్క బొడవడం లేదా చర్మం జలదరింపు ఉంటె మెరుపు పిడుగు రావడానికి సూచనగా భావించాలి. బహిరంగ ప్రదేశాల్లో ఉండి సురక్షిత ప్రదేశాలకు వెళ్లే అవకాశం లేకుంటే రబ్బరు చెప్పులు ధరించి చెవులు మూసుకుని తలను నేలకు తగలకుండా మోకాలిపై కూర్చోవాలన్నారు. దీనివల్ల ఉరుములు మెరుపులు నుండి రక్షణ పొందవచ్చునని చెప్పారు. ఉరుముల సమయంలో ఇంట్లో ఉన్నట్లయితే కిటికీలు తలుపులు మూసివేయాలి. ఉరుముల శబ్దం ఆగిపోయిన తర్వాత కూడా 30 నిమిషాల వరకూ ఇంట్లోనే ఉండి రక్షణ పొందాలని సూచించారు. పిడుగు బాధితులను తాక వచ్చునని చెప్పారు. సత్వరమే వారికి సహాయం అందించవచ్చునని చెప్పారు. పిడుగు బాధితుని వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సూచించారు. ఉరుములు మెరుపులు సంభవించినపుడు చెట్ల క్రింద, చెట్ల సమీపంలో, టవర్లు, చెరువుల దగ్గర ఉండరాదన్నారు. ఎలెక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర పరికరాలు, ఛార్జ్ డ్ ఫోన్స్, మొబైల్ ఫోన్స్ వినియోగించరాదన్నారు. పిడుగులా సమయంలో స్నానం చేయడం, చేతులు కడగడం, నీటిలో ఉండడం లాంటివి చేయరాదన్నారు. మోటారు సైకిళ్ళు, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, వ్రేలాడుతున్న విద్యుత్ తీగలకు, విద్యుత్ స్తంభాలకు ఇతర ఇనుప వస్తువులకు దూరంగా ఉండాలన్నారు. వాహనంలో ఉండి ఉంటే లోహపు భాగాలను తాకరాదన్నారు. ఎండ తీవ్రత నుండి కాపాడుకోవడానికి గాను వీలైనంత వరకూ ఇంట్లో ఉండాలి. తరుచూ నీటిని త్రాగుతూ ఉండాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగాలి. తరుచూ వాతావరణం సమాచారం తెలుసుకుంటూ ఉండాలి అందులకు గాను న్యూస్ అనేది వాచ్ చేయాలి. ఎండలో నుండి వచ్చిన వెంటనే నీరు, నిమ్మరసం, కొబ్బరి నీరు వంటివి తీసుకోవాలి. ఎండలో బయటకు వచ్చినపుడు తలతిరుగుట, వాంతులు, ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే దగ్గరలోని వైద్యుని సంప్రదించాలన్నారు. ఇంటి వాతావరణం చల్లగా ఉంచుకోవాలి. ఫ్యాన్ వాడాలి. చల్లని నీటితో స్నానం చేయాలి. ఎండలో గొడుగు లేకుండా తిరగరాదు. నలుపురంగు మందంగా ఉండే దుస్తులు ధరించరాదు. ఎండ సమయంలో శారీరక శ్రమతో కూడిన పనులు చేయరాదు. బాలింతలు, వృద్దులు, చిన్నపిల్లలు ఎండ సమయంలో బయట సంచరించరాదు. వీరిపై ఎండ ప్రభావం కనపడే అవకాశం ఉంటుంది. శరీరాన్ని డీ హైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బొనేటేడ్ శీతల పానీయాలు మానుకోవాలి. అధిక ప్రోటీన్, ఉప్పు, కారం, నూనె ఉండే పదార్థాలు తీసుకోరాదు. ప్రకాశించే బల్బులను వినియోగించడం మానుకోవాలి. అవి అనవసరపు వేడిని విడుదల చేస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలియజేసారు. తుఫాన్, వరదల సమయంలో టెలివిజన్ రేడియో ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే ప్రమాద స్థలం వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలి. తుఫాన్ వరదల సమయంలో ముందుగానే విలువైన వస్తువులు, పత్రాలు, నగదుతో సురక్షిత ప్రదేశంలో తలదాచుకోవాలి. సహాయక చర్యల్లో పాల్గొనే అధికారులకు సహకరించాలన్నారు. ప్రభుత్వ సూచనలు అందుకున్న పిమ్మట మాత్రమే ఇళ్లకు తిరిగి వెళ్లాలన్నారు. తుఫాన్ లు వరదల తర్వాత అంటువ్యాదులు నిరోధించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తుఫాన్ లు, వరదల సమయంలో కాల్వలకు వంతెనలకు అడ్డుపడిన చెత్తను తొలిగించాలి. సముద్ర నదీతీర ప్రాంతాలకు వెళ్ళరాదు. చేపల వేటను మానుకోవాలి. నదులు దాటే ప్రయత్నం చేయరాదు. పాడుపడిన ఇళ్ళు చెత్తా చెదారం నుండి దూరంగా ఉండాలి. విద్యుత్ పరికరాలను వినియోగించరాదు. వరద నీటి ద్వారా వచ్చే విష జ్వరాల నుండి జాగ్రత్తలు తీసుకోవాలి. అంటువ్యాదులు వ్యాపించకుండా వరదనీరు కలుషిత నీరు నుండి దూరంగా ఉండాలి. ఇళ్లకు ఉన్న పగుళ్ళను పరిశీలించి తదుపరి లోపలకు వెళ్ళాలి. ఇంట్లో ఉన్న విద్యుత్ ఉపకరణములు ఆఫ్ చేయాలి. తడిచిన విద్యుత్ వస్తువులు తాకరాదు. ప్రకృతి విపత్తులు అయిన ఎండలు, వడగాలులు, తుఫాన్ లు, వరదలు, పిడుగులు, ఉరుములతో కూడిన వర్షాలు సమయంలో అత్యంత జాగరూకత వహించాలని ఆయా సమయాల్లో విపత్తుల నిర్వహణ సంస్థ వారు జారీ చేసిన రక్షణ చర్యలను పాటించాలని అప్పుడు ప్రాణాపాయం నుండి రక్షించుకోవచ్చునని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలియజేసారు.

## పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా కొనసాగింపు

**ఇద్దరు క్షేత్రస్థాయి నేతలకు పోలిట్ బ్యూరోలో స్థానం**

**పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మించిన చంద్రబాబు**

**అమరావతి**

టిడిపి కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. పార్టీకి ఇప్పటి వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్ ఓ రకంగా ప్రమోషన్ పొందారు. మెల్లగా ఆయన చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నారు. ఇప్పటికే పార్టీలో అంతా తానై నడిపిస్తున్నారు. ఇకపోతే తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు. 29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10 రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-7, రాష్ట్ర ఉపాధ్యక్షులు-16, రాష్ట్ర అధికార ప్రతినిధులు-14, రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్లు-10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు-59, రాష్ట్ర కార్యదర్శులు-77 తో పునర్నిర్మించారు. ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్చార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకకున్నారు.

## గ్యాస్ పేలుడు ఘటనపై మంత్రి సవిత దిగ్భ్రాంతి

**బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి**

**సత్యసాయి,**

కుమ్మరవాండ్లపల్లిలో గ్యాస్ పేలుడు ఘటనపై ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీశ్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు నిర్వహించి పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులకు మంత్రి సవిత ఆదేశ్శాలు జారీ చేశారు. ఈ ఘటన వెనుక ఏవైనా అసాంఘిక శక్తుల ప్రమేయం ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గాయపడిన వారికి ఉత్తమ చికిత్స అందిస్తామని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ఆస్తి నష్టంపైనా పూర్తి వివరాలు సేకరిస్తామని తెలిపారు మంత్రి సవిత. ఇళ్లలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడం అత్యంత ప్రమాదకరమని, అది చట్టరీత్యా నేరమని ఆమె హెచ్చరించారు. అయితే, డిటోనేటర్లు, అమ్మోనియం సల్ఫేట్ వల్లే ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. వెంకన్న, సంపత్ కుటుంబం డిటోనేటర్ల సహాయంతో కొండల్లో రాళ్లను పగలకొట్టి అమ్ముకుంటున్నారు. వీటిని ఇంట్లో పెట్టడంతో ప్రమాదం జరిగి ఐదుగురు మృతిచెందారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## ఆటో డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు: ఇన్స్పెక్టర్ కరుణాకర్



డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్ధవంతంగా నడపగలుగుతారని ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ నాలుగోవ రోజు కార్యక్రమంలో భగంగా ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమం టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో వాహనాల డ్రైవర్లకు,పోలీస్ సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

## వేసవిలో నీటి కష్టాలు...?

### ఎన్ని సార్లు ఫోన్ చేసిన పట్టించుకోని సివిల్ డీజీఎం.

### సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజలపై సవితి తల్లి ప్రేమ.

### అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గ.



మణుగూరు లో తీవ్ర ఎండల కారణంగా సింగరేణి కాలరీస్ ప్రభావిత గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ ఆరోపించారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రభావిత ప్రాంతాలకు సరైన మంచినీటి సరఫరా చేయడంలో సింగరేణి అధికారులు,సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆమె మండిపడ్డారు.ప్రస్తుతం ఎండలు మండిపడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రమైన కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు.సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు, సూపర్వైజర్లు ఏ రోజు ఫోన్ చేసినా స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు.ప్రజల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ,ఫోన్ కాల్స్కు స్పందించకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు.సింగరేణి డైరెక్టర్ గౌతమ్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం మధ్యాహ్నం సమయంలో అధికారులకు అందుబాటులో ఉండాల్సి ఉన్నా,మణుగూరులో ఆ ఆదేశాలు అమలులో లేవని ఆమె పేర్కొన్నారు.ప్రైవేట్ నంబర్ల నుంచి కాల్స్ వస్తే లిఫ్ట్ చేయడం లేదని సివిల్ డీజీఎం పై తగు చర్యలు తీసుకోవాలి,ప్రజా సమస్యలపై నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఈ పరిస్థితిపై త్వరలోనే సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్,చైర్మన్, డైరెక్టర్లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని పాల్వంచ దుర్గ తెలిపారు.ప్రజలకు తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

## భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ ఆధ్వర్యంలో దక్షత సొసైటీ (డిస్టిక్ డే అడిక్షన్ సెంటర్) సిబ్బందికి టీషర్ట్స్, క్యాప్స్, బ్రోచర్స్ అందజేత.

భద్రాచలంలో ఏడాది క్రితం దక్షత సొసైటీ వారి వ్యసన వీముక్తి కేంద్రం (డిస్ట్రిక్ట్ డే–అడిక్షన్ సెంటర్)ను సరిగ్గా ఈ రోజే ప్రారంభించి నూట ఎనభై మంది పేషెంట్లు ఉండగా, నూట డెభై ఆరు మంది రోగులు డిశ్చార్జ్ అయ్యారు, వారికి మెరుగైన వైద్యం అందింది, మంచి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్బామల్లో అవగాహన శిబిరంలో పాల్గొనేందుకు స్టాఫ్, సిబ్బందికి టీ షర్టులు, క్యాప్లు తెరిచి ఏడాది పూర్తయింది. ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకుని, తెలియని వారికి సరైన సమాచారం అందించి మాతో చేరి తగిన వైద్యం చేయించుకోవాలని కోరుతున్నాము. సెల్ :7569930209

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి.

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరై గ్రామసభలలో ప్రజలు లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం చూపించాలని నాలుగో అవార్డు పాలకవర్గ సభ్యులు బండారు శరత్ బాబు కోరారు. గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయఆవరణలోనిర్వహించినమేజర్ గ్రామపంచాయతీ గ్రామసభ లో ఆయనపాల్గొనిపలుసమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా పట్టణ వ్యాప్తంగా నివాస ప్రాంతాలలో ఇరవై ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప విద్యుత్ స్తంభాలు నాసిరకంగా మారి ప్రమాదకరంగా తయారయ్యాయని వెంటనే యుద్ధ ప్రాతిపదికన వాటిని తొలగించి వాటి స్థానాన కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలో శివారుకాలనీలలోమిషన్ భగీరథ పైపులైన్లు పగిలిపోయి మురుగునీరు చేరుతూ ప్రజలకు అనారోగ్యసమస్యలుతలెత్తుతున్నాయని మిషన్ భగీరథ అధికారులు కాలనీలలో పర్యటించి సమస్యను గుర్తించిపరిష్కరించాలనికోరారు.గ్రామ సభలపైప్రజలుఎంత లోవిశ్వాసంతో విజ్ఞప్తులనుతీసుకొనివస్తుంటాం ని అన్నిశాఖలఅధికారులు హాజరై ప్రజా సమస్యలపైవినతులనుస్వీకరించాలని శరత్ బాబుసూచించారు.భద్రాచలంనాలుగు రాష్ట్రాలకు సరిహద్దు కేంద్రంగా ఉన్న నేపథ్యంలో ఒక తెలంగాణ నుంచేకాకుండాముంపుమండలాలతోపాటు ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్గఢ్ ఒడిస్సా నుండి కూడా రోజు వందల సంఖ్యలో రోగులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తుంటారని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేక అందరికీ నాణ్యమైన వైద్యం అందని పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా వైద్యాధికారుల దృష్టి సారించి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్తాయిలో సిబ్బందిని నియమించాలని శరత్ బాబు డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామ సభలకు వైద్య అధికారులు సైతం పూర్తిస్థాయి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

# ప్రయాణంలో ట్రాఫిక్ రూల్స్ పాటించండి

## రోడ్డు భద్రత గూర్చి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్ఐ శివకుమార్



న్యూస్ వార్ చండూర్ :

రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా చండూర్ లోని ఆటో డ్రైవర్లకు ఎస్సై శివకుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు



డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, మైనర్లకు ఆటోలు ఇవ్వకూడదని, అలాగే పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకోకూడదని ఆటో కండిషన్ సరిగా ఉండెలా చూసుకోవాలని, ఆటోలలో మ్యూజిక్ సౌండ్ సిస్టం ఉపయోగించకూడదని మద్యం తాగి వాహనాలు నడపి ప్రమాదాలకు తావివ్వకూడదని, మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా తోపాటు జైలు శిక్ష కూడ పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే బైక్ నడిపే అప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మైనర్లైన తమ పిల్లలకు వాహనాలు ఇవ్వటం చేస్తే తాము తీసుకోబోయే చర్యలకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఎలాంటి వాహనం నడుపుతున్న వారైనా సరే తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. వాహనచోదకులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి సురక్షితమైన ప్రయాణాన్ని చేయాలని హితవు పలికారు.

# రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులను జారీ చేస్తాం

### జీవో 252 లో అవసరమైన మేరకు సవరణలు చేస్తాం

### జర్నలిజంతో సంబంధం లేనివారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండ చూడాలి

### ఎలైట్ పీపుల్స్ నుంచి జర్నలిస్టులను తొలగించాలి

### -తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్:

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాలు, జర్నలిస్టుల అభ్యర్ధన మేరకు 252 జీవోలో, అవసరమైన మేరకు సవరణలు చేసి డిపిఆర్ఓలకు పంపిస్తామని చెప్పారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో టియుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మీడియా అకాడమీ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులకు జారీ చేసే అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని సూచించారు. గతంలో కంటే కమిటీ సభ్యులకు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి వారికి కూడా అవగాహన కల్పిస్తామన్నారు. హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ప్రధాన




మెరుగైన జీవోను ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు జారీ చేసే కార్డుల విషయమై సబ్ కమిటీ వేశామని ఆ కమిటీ నివేదిక మేరకు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పెద్ద పత్రికల జర్నలిస్టులేవరికీ అన్యాయం జరగదని, ఆయా పత్రికల్లో డెస్క్ సబ్ ఎడిటర్లుగా పనిచేస్తున్న వారందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తారని అన్నారు. జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా యూనియన్ బాధ్యులు జాగ్రత్త వహించాలని సూచించారు. నకిలీ జర్నలిస్టులకు కార్డులు అందకుండా అడ్డుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు అభ్యంతరకరమైందని, ఐఏఎస్, ఐపిఎస్ లు, ఎమ్మెల్యేల జీవితాలతో జర్నలిస్టులను పోల్చడం అభ్యంతర కరమైందన్నారు. జర్నలిస్టులు ఉన్నత వర్గాలు కాదని, ఇటీవల విజయవాడలో జరిగిన ఐజేయు ప్లీనరీ సమావేశంలో తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ సంఘం సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లాలని, సంఘం బలోపేతం కోసం పాటుపడాలని, సభ్యుల సంఖ్య ముఖ్యం కాదని, పనిచేయడం ముఖ్యమన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు అందే విధంగా పాటుపడాలన్నారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,